చవితికి ఏర్పాట్లు చేయాలి

• ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



భైంసాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముథోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వినాయక మండపాల ఏర్పాటుతో పాటు శోభాయాత్ర సందర్భంగా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ తీగలు సరి చేసి రోడ్డుపై గుంతలు పూడ్చివేయాలన్నారు. గడ్డన్న వాగు ప్రాజెక్ట్ నిమజ్జన ఘాట్ వద్ద ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. శివాజీ విగ్రహం ఏర్పాట్లపై చర్చించారు. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, మున్సిపల్, విద్యుత్‌శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, కౌన్సిలర్లు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

తానూరు: మహాదేవుడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో మండలంలోని బోరిగాం గుట్ట ప్రాంతంలోని మహాదేవుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు శివాజీపటేల్, చక్రధర్ పటేల్, సోంనాథ్, బాలేరావ్ లాలు, బాలాజీ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సాఠే మార్గంలో నడవాలి

భైంసారూరల్: అన్నాభావు సాఠే చూపిన మార్గంలో నడవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. శనివారం మండలంలోని లింగా గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని సాఠే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. అట్టడుగు వర్గాలను తన రచనలతో చైతన్యవంతం చేసిన ఘనత సాఠేకు దక్కుతుందన్నారు. మహనీయుల జీవితచరిత్రను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ రజాక్, మాజీ సర్పంచ్ గణేశ్, నాయకులు గోనేకర్ శంకర్, గజానంద్, తాలోడ్ శ్రీనివాస్, సొలంకి భీంరావు, పండిత్‌రావు తదితరులు ఉన్నారు.

జ్వరపీడితులకు మందులు అందించాలి

• డీపీవో శ్రీనివాస్


మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

కుంటాల: గ్రామాల్లో జ్వరపీడితులను గుర్తించి.. మందులు అందించాలని డీపీవో, మండల ప్రత్యేకాధికారిశ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ప్రజాఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. మురికికాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచి.. క్లోరినేషన్ నీటిని ప్రజలకు అందించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఎంఏ రహీం, ఇన్‌చార్జి వైద్యాధికారి సయ్యద్ ముజాహిద్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో భోజనం పరిశీలన..

ప్రభుత్వం కేజీబీవీల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుందని.. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. కల్లూరు కేజీబీవీలో మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. వారి వెంట ఎంపీడీవో ఎంఏ రహీం, ఇన్‌చార్జి వైద్యుడు సయ్యద్ ముజాహిద్, ఇన్‌చార్జి ఎస్‌వో పుష్ప, భోజన్న తదితరులు ఉన్నారు.

పోషణమాసం విజయవంతం చేయండి

ఖానాపూర్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ నెలలో నిర్వహించే పోషణ మాసాన్ని అంగన్‌వాడీ టీచర్లు విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. శనివారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో సుర్జాపూర్, పాతఎల్లాపూర్ సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మార్నింగ్ స్నాక్‌గా ఉడకబెట్టిన కోడిగుడ్డును విధిగా ఇవ్వాలన్నారు. చిన్నారులు బరువు, ఎత్తు వివరాలను ప్రతి నెలా ఐదో తేదీలోగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు.

క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతులు


గుంతలు పూడ్చిన రోడ్డు

సాక్షి స్పందన

కుంటాల: మండలంలోని అంబకంటి–కుంటాల, కుంటాల నుంచి దౌనెల్లి రోడ్డు మహారాష్ట్ర సరిహద్దు వరకు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై సాక్షిలో ఆగస్టు 19న సాక్షిలో 'గుంతల రోడ్లపై ప్రయాణమెలా'? శీర్షికన కథనం ప్రచురితం కాగా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. శనివారం కుంటాల నుంచి అంబకంటి వరకు రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: 11 కేవీ ఫస్ట్ ఫీడర్‌లో మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఓ ప్రకటనలో తెలిపారు. పాతబస్టాండ్, అశోక్ పాతటాకీస్, రాయల్ బిల్డింగ్, చింతకుంటవాడ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని.. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

ఎలిసా పరీక్షతో డెంగీ నిర్ధారించాలి

నిర్మల్‌చైన్‌గేట్: జ్వరాలన్నీ డెంగీ కావని, ఎలిసా పరీక్ష ద్వారా మాత్రమే డెంగీని నిర్ధారించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. అధిక వర్షాలు, వాతావరణంలో వచ్చిన మార్పులతో వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామంలో అల్మాస్ సల్మాన్ అనారోగ్యంతో ఆగస్టు 24న మరణించాడన్నారు. ఆయన ఛాతి, కడుపునొప్పితో బాధపడుతూ లోకల్ ప్రాక్టిషనర్ వద్ద చికిత్స తీసుకున్నట్లు పేర్కొన్నారు. డెంగీ పరీక్ష చేయకుండానే డెంగీతో మరణించినట్లు పేర్కొన్నారన్నారు. జ్వరం వస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు.

వశిష్ఠలో వెజిటేబుల్స్ డే


పండ్ల బొమ్మలతో చిన్నారులు


నిర్మల్: పట్టణంలోని వశిష్ఠ స్కూల్‌లో శనివారం వెజిటేబుల్, ఫ్రూట్స్‌డే నిర్వహించారు. నిజజీవితంలో కూరగాయలు, పండ్ల ప్రాముఖ్యత, వాటిలో లభించే పోషకాల గురించి పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ మాధవి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ దేవిదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ సర్వే


వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో శనివారం అధికారులు ఎల్‌ఆర్‌ఎస్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ రఫీక్ మాట్లాడుతూ కడ్తాల్‌లో 1361 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు వచ్చాయన్నారు. రెండు రోజులుగా నీటి పారుదలశాఖ ఏఈ రామారావు, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ తస్కీన్ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో 36 దరఖాస్తులు ఆమోదించి.. ఒక దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపారు. అధికారులకు సరైన పత్రాలు సమర్పించాలని కోరారు.

డాక్టరేట్ అందుకున్న ఖానాపూర్ వాసి


డాక్టరేట్ అందుకుంటున్న సన్నిత్‌కుమార్

ఖానాపూర్: పట్టణంలోని ఆదిత్య ఐకేర్ నిర్వాహకుడు, మండలంలోని రాజురా గ్రామానికి చెందిన కె.సన్నిత్‌కుమార్ తమిళనాడుకు చెందిన ఆసియన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. శనివారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో ఈయనకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. పేదలకు చేస్తున్న పలు సేవాకార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ అందించినట్లు సన్నిత్‌కుమార్ తెలిపారు.

వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

ఖానాపూర్: పట్టణంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్మన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. దోమల నివారణ మందు పిచికారీతోపాటు రాత్రి అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేపడతామన్నారు. గణేశుడి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గోదావరి వద్ద నిమజ్జనం కోసం గజ ఈతగాళ్లను, క్రేన్ వాహనం, టెంట్, కుర్చీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మండపాల వద్ద విద్యుత్ స్తంభాలకు డీపీలు, లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్‌పై మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు కారింగుల సంకీర్తన, జన్నారపు విజయలక్ష్మి, పరిమి లత, కిశోర్‌నాయక్, అబ్దుల్ ఖలీల్, తొంటి శ్రీనివాస్, కమిషనర్ మనోహర్ తదితరులు ఉన్నారు.

ఐఐటీలో శిక్షణకు భైంసా ఉపాధ్యాయులు


ఐఐటీలో పాఠశాల ఉపాధ్యాయులు

భైంసా: గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ ఐఐటీలో రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణకు భైంసాలోని వేదం పాఠశాల ఉపాధ్యాయులు వెళ్లారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి.. అకాడమిక్ డైరెక్టర్లతోపాటు ఉపాధ్యాయులను ఐఐటీకి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకునేందుకు ఈ శిక్షణకు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు ఎంతో నేర్చుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పాఠశాల విద్యార్థులను సైతం ఇక్కడి శిక్షణకు పంపుతామని తెలిపారు. శిబిరంలో వేదం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బాజీరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు బ్రహ్మాజీ, నరేందర్, సాయినాథ్, దత్తాత్రి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాదుల నర్సయ్య సేవలు మరువలేనివి


నర్సయ్యను సన్మానిస్తున్న సభ్యులు

నిర్మల్ చైన్‌గేట్: ఉపాధ్యాయ వృత్తిలో 37ఏళ్లపాటు సేవలందించిన సాదుల నర్సయ్య ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. ముథోల్ మండలం అష్ట గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందించిన సాదుల నర్సయ్య శనివారం ఉద్యోగ విరమణ పొందారు. అష్ట పాఠశాలలో బుక్కఅయ్యవారు సంఘం సభ్యులు నర్సయ్యను ఘనంగా సన్మానించారు. నర్సయ్య మాట్లాడుతూ విశ్రాంత జీవితాన్ని సమాజసేవకు వెచ్చిస్తానన్నారు. బుక్కఅయ్యవారు సంఘం బాధ్యులు సాదుల రమణ, అల్లాడి బాలకృష్ణ, వేణుగోపాల్, అల్లాడి రవి, సాదుల శ్రీనివాస్, ఎస్. లక్ష్మణ్, అల్లాడి రమణ, డాక్టర్ రవిఅల్లాడి, అల్లాడి నర్సయ్య, నిజామాబాద్ రూరల్ సీఐ ఎస్.సతీశ్, మిత్రబృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బీజేపీని బలోపేతం చేయాలి'


కడెం : సమావేశంలో పాల్గొన్న నాయకులు

కడెం: క్షేత్రస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రితేశ్‌రాథోడ్ అన్నారు. శనివారం కడెంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ప్రతి బూత్ నుంచి సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు సూచించారు. రవీందర్‌గౌడ్, ముక్కెర గంగాధర్, రాజేందర్, యాతంరాజు, కృష్ణ, సత్తెన్న, తిరుమల్, మోహన్‌నాయక్, శ్రీరాం ఉన్నారు.

ఖానాపూర్: ఉత్సవంలా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రితీష్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని జేకే ఫంక్షన్‌హాల్‌లో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదుపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, సభ్యత్వ నమోదు కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, సంతోష్, ప్రకాశ్, ఉపేందర్, సత్యవతి ఉన్నారు.

మామడ: మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ సభ్యత్వ జిల్లా కోఆర్డినేటర్ కొరిపెల్లి శ్రావన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గాదే విలాస్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, రాజారెడ్డి, శమంత్‌రెడ్డి, రంజిత్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో పార్టీ సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు అర్జున్ ఠాకూర్, జిల్లా అధికార ప్రతినిధి బర్కుంట నరేందర్, దత్తురాం, వినోద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌పటేల్, పల్లపు రాజు, ఆనంద్, హన్మాండ్లు పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు యాతలం చిన్నారెడ్డి, సోమ్‌నాథ్, కైలాస్, శివాజీపటేల్, లక్ష్మణ్‌రెడ్డి, నారాయణ, ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులు చేయించాలి

ఖానాపూర్: వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులు చేయించాలని ఎంపీడీవో సునీత అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతోపాటు వైద్యారోగ్య శాఖ సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: గ్రామాల్లో జ్వరాల తీవ్రత పెరగకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో రాధ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జ్వరాల తీవ్రతను బట్టి గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించడంతోపాటు ఐకేపీ సిబ్బంది ర్యాలీలు నిర్వహించి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ జానకి, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సాఠే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి


కుంటాల : ఓలాలో నివాళులర్పిస్తున్న పలువురు


కుభీర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

కుంటాల: సాఠేను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఎస్సై సీహెచ్. భాస్కరాచారి, అన్నాభావు సాఠే క్రాంతి సేన ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తం బాలేరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఓలాలో సాఠే జయంతి నిర్వహించారు. ఏఎస్సై దేవ్‌రావు, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, తాలూకా ఉపాధ్యక్షుడు సమత్కర్ దిగంబర్, కనీస్ ఫాతిమా, హైమద్ పాషా, దర్శనం విఠల్, పోశెట్టి, సంతోష్, నవీన్, ముత్తన్న, రాకేశ్, లస్మన్న, అమృత్, లక్ష్మణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముథోల్: మండలంలోని చించాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాఠే జయంతి నిర్వహించారు. సాఠే, దమ్మపాల్ చిత్రపటాలకు, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి, దొడ్డు ప్రసాద్ ఉన్నారు.

భైంసా: బాసర మండలం ఓని గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, దయానంద్, ఓని గ్రామ అధ్యక్షుడు సిద్దు, అమృత్, బీజేపీ నాయకులు జగదీశ్‌పటేల్, రాజారాం, ఆత్మారాం, శివాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం అన్నాభావుసాఠే జయంతి నిర్వహించారు. వీధుల్లో ర్యాలీ నిర్వహించగా మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ ప్రధాని మోదీ, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. బస్టాండ్ వద్ద సాఠే విగ్రహం వద్ద నాయకులు నినాదాలు చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్, ఎ.దత్తాత్రి, బీఆర్‌ఎస్ నాయకులు అనిల్, బాబు, సంతోష్, విఠల్, కల్యాణ్, దిగంబర్, జీవన్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

విగ్రహ ప్రతిష్ఠాపన

కడెం: మండలంలోని కొత్తమద్దిపడగ సమీపంలోని పునరావాస గ్రామమైన రాంపూర్ మైసంపేట్‌లో శనివారం హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. వాయిపేట్ మహంకాళి ఆలయ అర్చకులు ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. గొల్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు

దిలావర్‌పూర్: మండలంలోని కాల్వ పరిసర అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీ చక్ర శివలింగేశ్వర ఆలయంలో..

నర్సాపూర్ (జి): మండలంలోని టెంబుర్ని గ్రామ శివారులోని శ్రీ చక్ర శివలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దిలావర్‌పూర్ మండలం సముందర్‌పల్లి గ్రామానికి చెందిన బిజ్జూర్ సామ ముత్తవ్వ–ప్రభాకర్‌రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

మహాదేవుడి ఆలయంలో..

తానూరు: శ్రావణమాసం చివరి శనివారం కావడంతో మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలోని మహాదేవుడి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. బోరిగాంకు చెందిన శివాజీ పటేల్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రైతుల దరఖాస్తుల స్వీకరణ

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో శనివారం ఏవో డి.రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతుల దరఖాస్తులు స్వీకరించారు. రేషన్ కార్డులేని రైతు కుటుంబాలతో వ్యవసాయాధికారులు సెల్ఫీ లు తీసుకున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంకు పత్రాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఏఈవోలు మౌనిక, శ్రావ్య, రైతులు పాల్గొన్నారు.

ఎంపీవో సందర్శన

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఎంపీవో రత్నాకర్‌రావు సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ఓటరు జాబితా విలీన ప్రక్రియను పరిశీలించారు. బయోలార్వా స్ప్రేయింగ్ చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

సవరణకు అవకాశం

కుంటాల: రుణమాఫీ కాని రైతులు ఈనెల ఏడో తేదీలోగా బ్యాంకుకు వెళ్లి ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయించి సవరణ చేసుకోవాలని ఏవో ఆసం రవి తెలిపారు. ప్రతి బ్యాంకులో నోడల్ అధికారికి సవరణ అవకాశం ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

కుంటాల: వచ్చే మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీటీ నరేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, వ్యవసాయ పనులకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇబ్బందులుంటే తహసీల్దార్ ఫోన్ 96663 96782, ఎంపీడీవో 9885225595, ఆర్‌ఐ–1 ఫోన్ 99081 51046, ఆర్‌ఐ–2 ఫోన్ 83094 25466 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఇంటర్‌లో ప్రవేశాల గడువు పెంపు

కుంటాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్ల గడువు తేదీ ఈనెల 7వరకు పెంచినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తుకారాం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనుమానితుల సమాచారం ఇవ్వాలి

• ముథోల్ సీఐ మల్లేశ్
• టాక్లీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం


టాక్లీలో మాట్లాడుతున్న ముథోల్ సీఐ మల్లేశ్

భైంసా: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అనుమానితులు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ముథోల్ సీఐ మల్లేశ్ సూచించారు. శనివారం బాసర మండలంలోని టాక్లీ గ్రామంలో బాసర, ముథోల్ ఎస్సైలు గణేశ్, సాయికిరణ్, పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం(కార్డన్‌సెర్చ్) నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యంగా ఉండి ముందుకుసాగాలన్నారు. గణేశుడు, దుర్గాదేవి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అపరిచితులు ఫోన్ చేసి ఓటీపీలు, బ్యాంకు వివరాలు చెప్పాలని కోరినా ఎవరికీ చెప్పవద్దన్నారు. సైబర్ మోసాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే ఆలస్యం చేయకుండా 1930నంబర్‌కు కాల్ చేయాలని పేర్కొన్నారు. అంతకుముందు గ్రామంలో సరైన పత్రాలను లేని 42 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

చాతాలో కార్డన్‌సెర్చ్

కుభీర్: మండలంలోని చాతా గ్రామంలో శనివారం సాయంత్రం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలులేని 52 బైక్‌లకు జరిమానా విధించారు. ఈసందర్భంగా భైంసారూరల్ సీఐ నైలు మాట్లాడారు. సైబర్‌నేరాలు, రోడ్డు భద్రత, గణేశుడి ఉత్సవాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భైంసారూరల్ ఎస్సై శ్రీనివాస్, కుంటాల ఎస్సై భాస్కర్, కుభీర్ ఎస్సై పి.రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

దస్తురాబాద్: పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అన్నారు. శనివారం మండలంలోని దేవునిగూడెం గ్రామంలో రూ.9.50లక్షలతో చేపట్టే నల్లపోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం పల్లెబాట, పొద్దుపొడుపు–బొజ్జన్న అడుగు (మార్నింగ్‌వాక్) ఫోన్ ఇన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగర్ కిషన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నరేశ్, రమేశ్‌రావు, శ్రీనివాస్, అంజన్న, శేఖర్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఎస్సై హన్మాండ్లు

నర్సాపూర్(జి): గణేశుడి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. నర్సాపూర్(జి) పంచాయతీలో శనివారం నిర్వాహకులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రాంరెడ్డి, రమేష్, ఫసీ, ఇంద్రకరణ్‌రెడ్డి, అజీమ్, సంతోష్, సికిందర్, సిబ్బంది పాల్గొన్నారు.

మామడ: గణేశుడి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ సుధాకర్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో మాట్లాడారు. మండపాల వివరాలను అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.